

ఎఫ్‌పీఓలో నిమ్మ గ్రేడింగ్ యంత్రాన్ని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం సభ్యులు

# సన్న, చిన్నకారు రైతులకు కట్టంగూర్ ఎఫ్‌పీఓ ఆదర్శం

- మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల బృందం

కట్టంగూర్, ఫిబ్రవరి 10 : కట్టంగూర్ ఎఫ్‌పీఓ ప్రపంచంలోని చిన్న, సన్నకారు రైతులకు ఆదర్శమని మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ విభాగం డైరెక్టర్ క్వింటన్ ఆర్ టైలర్ అన్నారు. సోమవారం మండలంలోని అయిటిపాముల జీపీ పరిధిలో గల గంగాదేవిగూడెం సమీపంలో ఉన్న కట్టంగూర్ రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ విభాగానికి చెందిన అమెరికా శాస్త్రవేత్తల బృందం సభ్యులు సందర్శించారు. సంఘం నిర్వాహకులు నిమ్మ స్టోరేజ్ యూనిట్, ప్రాసెసింగ్ యూనిట్, సోలార్ డ్రయ్యర్స్ గురించి వారికి వివరించారు. సన్న, చిన్న కారు రైతులు సమస్యలను పరిష్కరించుకునేందుకు సంఘటితంగా ఎఫ్‌పీఓను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బృందం సభ్యులు జరీం మరిడియా, నాబార్డు డీడీఎం వినయ్‌కుమార్, జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమల అధికారి సంగీత లక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్, ఏడీఏ హంస్సేనిబాబు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, ఉద్యానవన అధికారి రావుల విద్యాసాగర్, ఏఓ శ్రీనివాస్, ఎఫ్‌పీఓ చైర్మన్ సైదమ్మ, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే చిన్న, సన్నకారు రైతులకు

# కట్టంగూర్ ఎఫ్‌పిఓ ఆదర్శం



### కొనియాడిన అమెరికా మిచిగన్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఎక్సటెన్షన్ బృందం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామ పంచాయతీ, గంగాదేవి గూడెం గ్రామ పరిధిలోని కట్టంగూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ (కెఎఫ్‌పిసిఎల్)ని వ్యవసాయం బహు విధాలుగా అభివృద్ధి జరుగుతున్న తీరుపై అంతర్జాతీయ కాన్ఫరెన్స్ హైదరాబాద్‌లోని 'మేనేజ్' (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్) అమెరికాలోని మిచిగన్ స్టేట్ యూనివర్సిటీ (వ్యవసాయ విస్తరణ యుఎస్‌ఎ ఎంఎస్‌యు అగ్రిక్చర్ ఎక్స్‌టెన్షన్) 9 మందితో కూడిన బృందం 3 రోజుల పర్యటన నిమిత్తం భారతదేశానికి వచ్చింది. అందులో భాగంగా సోమవారం కట్టంగూర్ ఎఫ్‌పిఓను సందర్శించింది. ఎఫ్‌పిఓలో నిర్వహిస్తున్న ఎన్‌పుట్ షాప్‌ను సందర్శించి ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, రైతులకు ఎంత ప్రయోజనం, ఎంత తక్కువ ధర కు దొరుకుతున్నాయనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. కస్టమ్ హైరింగ్ మిషన్ (అద్దె యంత్రాలు ) వాడే విధానం రైతులకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచడం చాలా అద్భుతం అని వారు పేర్కొన్నారు. నిమ్మకాయ గ్రేడింగ్ విధానం, నిమ్మకాయ కోల్ స్టోరేజ్ యూనిట్‌లో పెట్టడం, కట్టంగూరు ఎఫ్‌పిఓ త్రిషి అగ్రోటెక్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని కేవలం 4 శాతం మార్కెట్ టాక్స్‌తో కూరగాయలు, నిమ్మకాయలు, పండ్ల కొనుగోలు కేంద్రం గురించి, రైతులకు డబ్బులు చెల్లించే గురుంచి తెలుసుకుని, ఇలా వచ్చిన సరుకులు మార్కెటింగ్ విధానం, కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉండే అంశాలను తెలుసుకున్నారు. నిమ్మకాయలు ఎక్కువగా ఉండి మార్కెట్‌లో ధర లేనప్పుడు చేసుకునే నిమ్మకాయ ఒరుగుల విధానం, వాటిని మార్కెటింగ్ వారితో చేసుకునే ఒప్పందం, వాటి ఉత్పత్తుల గురించి తెలుసుకున్నారు. కూరగాయల రైతుల కోసం నారు మొక్కలు అందుబాటులో ఉంచడానికి నర్సరీని సందర్శించి తెలుసుకున్నారు. కొరమండల్, ఇఫ్కో కంపెనీ డ్రోన్ టెక్నాలజీ ట్రైనింగ్ పొందిన 6మంది ఎఫ్‌పిఓ మహిళలు అని అడిగి డ్రోన్ నడిపే విధానం గురించి తెలుసుకున్నారు. ఆ ట్రైనింగ్ పొందిన మహిళలకు సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం నల్గొండ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి సంగీత లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో పండే బత్తాయి, నిమ్మకాయ, పండ్లు కూరగాయల పంటల గురించి వివరించారు. నాబార్డు డిఎంఎం వినయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎఫ్‌పిఓల ఏర్పాటు, దానికి నాబార్డ్ సహకారం, భవిష్యత్తు అంశాలపై వివరించి, కట్టంగూర్ ఎఫ్‌పిఓకు ఈ మధ్యనే నిమ్మకాయ, కూరగాయలు పచ్చడి పెట్టడం కోసం 90 మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని మంజూరు చేశామని, అతి త్వరలో ఇక్కడ ఇప్పుడు ఉన్న అన్నీ అంశాలతో పాటు పచ్చడి పెట్టె కార్యక్రమం కూడా ఉంటుందని, తద్వారా స్‌హెచ్‌జి మహిళలకు ఉపాధి కూడా దొరుకుతుందని వారికి వివరించారు. జిల్లాలో వ్యవసాయ పంటలు వరి,



పత్తి, పప్పు దినుసుల సాగు గురించి వివరించి, ఎఫ్‌పిఓ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం గురించి వివరించారు. ఎఫ్‌పిఓ అడ్వైజర్, మాజీ శాసనసభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఎఫ్‌పిఓ అభివృద్ధి జరిగిన విధానం, రైతులకు ఏ విధంగా ఉపయోగం, భవిష్యత్‌లో మార్కెటింగ్‌కు సంబంధించిన అంశాలపై వివరించారు. మిచిగన్ స్టేట్ యూనివర్సిటీ అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ విభాగం డైరెక్టర్ క్వింటన్ టైలర్ మాట్లాడుతూ తాము ఇండియాకు వచ్చిన అంతర్జాతీయ సదస్సు కట్టంగూర్ ఎఫ్‌పిఓ ద్వారా వ్యవసాయం బహువిధాలుగా ఎలా అభివృద్ధి జరుగుతుందో ఇక్కడ కళ్ళకు కట్టినట్టుగా తమకు అర్థమైందని, తమ బృందం ఎన్నో కొత్త విషయాలు ఒకే దగ్గర నేర్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజ్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ అత్తులూరి శ్రీనివాసచార్యులు, కట్టంగూర్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్, కొరోమండల్ కంపెనీ డిప్యూటీ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, ఇఫ్కో నల్గొండ జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, ఎఫ్‌పిఓ చైర్మన్ చౌగోని సైదమ్మ, వైస్ చైర్మన్ లింగారెడ్డి, డైరెక్టర్లు అనంత రెడ్డి, రాజు, శేఖర్, ధర్మారెడ్డి, చైర్మన్ రమేష్, డ్రోన్ ట్రైనింగ్ ఆపరేటర్లు, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు కట్టంగూరు ఎఫ్‌పీవో ఆదర్శం

» మిచిగన్ యూనినివర్సిటీ బృందం » కట్టంగూరు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ పరిశీలన

**కట్టంగూరు, మార్చి 4:** ప్రపంచంలోనే చిన్న, సన్నకారు రైతులకు కట్టంగూరు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆదర్శమని అమెరికాలోని మిచిగన్ యూనివర్సిటీ ఎక్స్‌టెన్షన్ విభాగం డైరెక్టర్ క్వింటన్ ఆర్ టైలర్ అన్నారు. కట్టంగూరు మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని గంగాదేవిగూడెం సమీపంలో ఉన్న కట్టంగూరు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్(ఎఫ్‌పీవో)ను సోమవారం ఆయన త న బృందం సభ్యులతో కలిసి పరిశీలించారు. అమెరికాలోని మిచిగన్ వ్యవసాయ విస్తరణ యూనివర్సిటీకి సంబంధించిన తొమ్మిది మందితో కూడిన బృందం సభ్యులు మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం కట్టంగూరు రైతు ఉత్పత్తిదారుల కంపెనీని పరిశీలించారు. ఈ సందర్భంగా సభ్యులు నిమ్మ గ్రేడింగ్ యంత్రాన్ని, నిమ్మ ఒరుగుల తయా రీ,వ్యవసాయ పరికరాలు, సోలార్ కోల్డ్ స్టోరేజీ, కూరగాయల మార్కెటింగ్ విధానం, ఎరువులు, పురుగుల మందుల కొనుగోలు విధానం, నిమ్మకాయ పచ్చడి, నిమ్మకాయ జ్యూస్, గురించి



గంగాదేవిగూడెంలో గల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ పరిశీలించిన మిచిగన్ స్టేట్ యూనివర్సిటీ ఎక్స్‌టెన్షన్ యూఎస్‌ఏ బృందం

తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డీడీఎం వినయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, ఉద్యాన అధికారి విద్యాసాగర్, కట్టంగూరు ఏవో శ్రీనివాస్, అధికారులు సుధాకర్‌రెడ్డి, ప్రసాద్, తిరుమల్‌రెడ్డి, సతీష్, వెంకటేశ్వర్లు, ఆశిష్‌రెడ్డి, ఎఫ్‌పీవో చైర్మన్ చెవుగోని సైదమ్మ, వైస్ చైర్మన్ లింగారెడ్డితో పాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.

epaper.eenadu.net

# అమెరికా శాస్త్రవేత్తల బృందం పరిశీలన



నిమ్మకాయల గ్రేడింగ్ యంత్రాన్ని పరిశీలిస్తున్న అమెరికా శాస్త్రవేత్తలు

కట్టంగూరు, న్యూస్‌టుడే: కట్టంగూరు మండలం అయిటిపాములలోని రైతు ఉత్పత్తి దారుల సంఘ కేంద్రాన్ని అమెరికాలోని మిచిగన్ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీకి చెందిన తొమ్మిది మంది శాస్త్రవేత్తల బృందం సోమవారం సందర్శించింది. నిమ్మకాయల గ్రేడింగ్ యంత్రం, నిమ్మకాయలతో జరుగుల తయారీ విధానాన్ని పరిశీలించారు. సోలార్‌తో పనిచేసే నిల్వ కేంద్రం, నర్సరీలో కూరగాయల మొక్కల పెంపకాన్ని చూశారు. కేంద్రం పనితీరు, జరుగుతున్న అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను కేంద్రం సలహాదారులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి వివరించారు. నిమ్మకాయలు, కూరగాయల మార్కెటింగ్ విధానం, కేంద్రం ఏర్పాటుతో రైతులకు జరుగుతున్న ప్రయోజనాలను జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సంగీత లక్ష్మి, నియోజకవర్గ ఉద్యాన అధికారి విద్యాసాగర్ వారికి వివరించారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రవణ్, నాబార్డ్ డీడీఎం వినయ్‌కుమార్, కేంద్రం ఛైర్మన్ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

ఇండస్-ఇండ్ బ్యాంక్ నల్గొండ బ్రాంచ్ నందు Maruti Swift VXI, TS05 FB 6376, 2019M కారు అమ్మబడును. సంప్ర: 9959347302.

JOBS

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు మార్కెటింగ్ మేనేజర్స్, టెలికాలర్స్ కావలెను. MLY: 10,000 - 25,000. ✆ :79979 92414.

ఆఫీస్‌లో టెలికాలర్స్‌గా వర్క్ and Data Entry work చేయుటకు (M/F). Qly : 10th ఆపైన. Age : 18 to 45, జీతం : 13K to 25K, ఇంటి నుండి చేసుకోవచ్చు. ✆ 88856 33900, 99898 64414

పెనుగంచిప్రోలులో ఇంటిపని, వంటపని చేయుటకు 35 సంవత్సరాల లోపు గల స్త్రీ కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 10 వేలు ✆ 99638 90061.

Date : 05/03/2024 EditionName : TELANGANA ( SURYAPET ) PageNo : 08

ఆంధ్రజ్యోతి

మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి నాగినేని, గిరిజన మోర్చా రాష్ట్ర ఇన్చార్జ్ గాయి
త్రీలతో కలసి పాల్గొన్నారు. వనితారెడ్డిని కిషన్‌రెడ్డి అభినందించారు.

# 'మేనేజ్'లో వ్యవసాయ అభివృద్ధి కేంద్రం ప్రారంభం

రాజేంద్రనగర్, మార్చి5 (ఆంధ్రజ్యోతి): ఆఫ్రికా, ఆసియా ప్రాంతాల్లో వ్యవసాయ అభివృద్ధి కోసం అమెరికాకు చెందిన మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ కలసి పనిచేయడానికి రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)లో ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.



వ్యవసాయ అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మేనేజ్ డాక్టర్ పి.చంద్రశేఖర తదితరులు

మంగళవారం మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి.చంద్రశేఖర, మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ క్వెంటిన్ టైలర్ వ్యవసాయ అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు.



# GLOBAL PARTNERSHIP WITH THE LAUNCH OF MANAGE- MICHIGAN STATE UNIVERSITY CENTRE FOR AGRICULTURAL DEVELOPMENT IN THE AFRICAN AND ASIAN REGIONS

National Institute of Agricultural Extension Management (MANAGE) and Michigan State University (MSU), USA inaugurated the "Centre for Agricultural Development in the African and Asian Regions" at MANAGE, Hyderabad on March 05, 2024. Dr. P Chandra Shekara, Director General MANAGE and Dr. Quentin Tyler, Director MSU-Extension inaugurated the Centre.The MANAGE-MSU Centre will serve as a platform for undertaking capacity building in agricultural institutions, joint assignments, policy support, and partnership actions to promote agricultural development in the Asian and African regions. Through this centre both MANAGE and Michigan State University (MSU) promote good agricultural practices for empowering farmers, agripreneurship, agri startups and innovations in agricultural extension in developing countries in Asia and Africa."MANAGE –MSU Centre is a milestone achievement in the partnership journey of MANAGE and Michigan State University. This Centre is envisaged to address challenges of smallholder farmers in developing countries with global expertise", said Dr. P. Chandra Shekara, DG-MANAGE. Dr. Karim Maredia, Director, International Programs, College of Agriculture and Natural Resources, MSU said that, "the Centre will be a game changer in the task of diffusing global good practices in several developing countries in the world".



Dr. Quentin Tyler, Director of MSU-Extension hailed that, "this Centre is a landmark achievement in the partnership of MANAGE and MSU to address agricultural challenges and ensure food security at global level." The event witnessed the presence of all MANAGE faculties, staff and experts from Michigan State University. Dr. Srinivasacharyulu Attaluri, Deputy Director (Knowledge Management), MANAGE, co-ordinated the event.

(PIB)




Government

# Global Partnership With The Launch Of MANAGE- Michigan State University Centre For Agricultural Development In The African And Asian Regions National Institute Of Agricultural Extension Management

Yesterday At 6:53 PM

Global Partnership with the Launch of MANAGE- Michigan State University Centre for Agricultural Development in the African and Asian Regions

National Institute of Agricultural Extension Management (MANAGE) and Michigan State University (MSU), USA inaugurated the "Centre for Agricultural Development in the African and Asian Regions" at MANAGE, Hyderabad on March

నినాదాలు చేశారు. కాగా ఈ విషయం తెలు టామని హామీ ఇచ్చారు.

# మిచిగన్ స్టేట్ యూనివర్సిటీతో ఒప్పందం

**వ్యవసాయ విద్యకు మరింత ప్రాధాన్యం ● మేనేజ్ డీజీఎం చంద్రశేఖర్**

వ్యవసాయ యూనివర్సిటీ, మార్చి 5: వ్యవసాయ విద్య ప్రపంచ వ్యాప్తంగా మరింత అభివృద్ధి చెందాల్సి ఉన్నదని, జాతీయ వ్యవసాయ విస్తరణ మేనేజ్ మెంట్ (మేనేజ్ ) డైరెక్టర్ జనరల్ చంద్రశేఖర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మేనేజ్ కార్యాలయంలో యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికా (యూఎస్ఏ) మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ (ఎమ్ఎస్‌యూ) డైరెక్టర్ డా.క్లింటన్ టేలర్ విద్యా విభాగానికి చెందిన సెంటర్ ఒప్పందం కుదుర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత వ్యవసాయ విద్యకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎమ్ఎస్‌యూతో ఒప్పందం ప్రస్తుత పరిస్థితులలో ఎంతో అవసరమని గుర్తు చేశారు. వ్యవసాయ రంగంపై ప్రత్యక్ష, పరోక్షంగా జీవనం కొనసాగించేవారు దాదాపు 70 శాతం ఉన్నారని చెప్పారు. ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో ఎమ్ఎస్‌యు , మేనేజ్ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీజీఎం చంద్రశేఖర్ తదితరులు

# मैनेज–मिशिगन स्टेट यूनिवर्सिटी में बनी वैश्विक साझेदारी



हैदराबाद, 5 मार्च(स्वतंत्र वार्ता)। राष्ट्रीय कृषि विस्तार प्रबंधन संस्थान (मैनेज)–मिशिगन स्टेट यूनिवर्सिटी के लॉन्च के साथ भारत व यूएसए की कृषि क्षेत्र में वैश्विक साझेदारी बन चुकी है।

मैनेज और मिशिगन स्टेट यूनिवर्सिटी (एमएसयु), यूएसए ने "अफ्रीकी और एशियाई क्षेत्रों में कृषि विकास केंद्र" का उद्घाटन किया। महानिदेशक डॉ पी चंद्र शेखर और निदेशक एमएसयू–एक्सटेंशन डॉ क्वेंटिन टायलर ने कृषि विकास केंद्र का उद्घाटन किया।

उन्होंने बताया कि इस केंद्र की परिकल्पना विकासशील देशों में छोटे किसानों की चुनौतियों का समाधान करने के लिए की गई है।

निदेशक डॉ क्वेंटिन टायलर ने कहा कि इस केंद्र के माध्यम से मैनेज और एमएसयु दोनों किसानों को सशक्त बनाने, कृषि उद्यमिता, कृषि स्टार्टअप और कृषि में नवाचारों के लिए अच्छी कृषि पद्धतियों के लिए प्रचार करते हैं। इससे एशिया और अफ्रीका के विकासशील देशों में कृषि विकास का विस्तार होगा।

निदेशक डॉ करीम मारेडिया ने कहा कि, विश्व के कई विकासशील देशों में वैश्विक अच्छी प्रथाओं को फैलाने का कार्य करने में कृषि विकास केंद्र एक गेम चेंजर साबित होगा। इस कार्यक्रम में समस्त मैनेज संकाय, कर्मचारी और विशेषज्ञ उपस्थित हुए।

# MANAGE & MSU launches joint centre for Agricultural development in Asian & African Regions

DECCAN NEWS SERVICE
HYDERABAD



Dr.P Chandra Shekara, Director General MANAGE and Dr. Quentin Tyler, Director MSU-Extension inaugurated the Centre.

The MANAGE-MSU Centre will serve as a platform for undertaking capacity building in agricultural institutions, joint assignments, policy support, and partnership actions to promote agricultural development in the Asian and African regions. Through this centre both MANAGE and Michigan State University (MSU) promote good agricultural practices for empowering farmers, agripreneurship, agri startups and innovations in agricultural extension in developing countries in Asia and Africa. "MANAGE –MSU Centre is a milestone achievement in the partnership journey of MANAGE and Michigan State University. This Centre is envisaged to address challenges of smallholder farmers in developing countries with global expertise",said Dr. P.Chandra Shekara, DG-MANAGE. Dr. Karim Maredia, Director,International Programs,College of Agriculture and Natural Resources, MSU said that, "the Centre will be a game changer in the task of diffusing global good practices in several developing countries in the world". Dr. Quentin Tyler, Director of MSU-Extension hailed that, "this Centre is a landmark achievement in the partnership of MANAGE and MSU to address agricultural challenges and ensure food security at global level."

The event witnessed the presence of all MANAGE faculties, staff and experts from Michigan State University.



Dr. Srinivasacharyulu Attaluri, Deputy Director (Knowledge Management), MANAGE, co-ordinated the event